క్లుప్తంగా

పంటల సాగుపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ కళాశాల విద్యార్థినులు

వైరారూరల్: మండలంలోని వల్లాపురంలో ప్రొఫెసర్ జయశంకర్ అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల విద్యార్థినులు, గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణాత్మక సదస్సులో భాగంగా పంటల సాగుపై అవగాహన కల్పించారు. రైతులు పండించే పంటల నమూనా, పండించే విధానంలో మెళుకువలు, నేలల రకాలు, ఎలాంటి నేలలో ఏ పంట సాగు చేయ్యాలి, పంటలు పండించే సమయంలో ఎదురయ్యే సమస్యలను ఎలా అధికమించాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కేవీకే విస్తరణ శాస్త్రవేత్త ఫణి, కళాశాల పీఆర్ డాక్టర్ శిరీష, విద్యార్థినులు యమున, ప్రణీతి, కల్యాణి, మాన్య, సాయిప్రియ, ఆదర్శ రైతు తుమ్మల రాణాప్రతాప్, గ్రామస్తులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై..

ఏన్కూరు: ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీఓ సకినాల రమేష్ అన్నారు. గురువారం స్థానిక భరత మాత మండల సమాఖ్య కార్యాలయంలో గ్రామ సమాఖ్యలకు స్వచ్ఛహ సేవపై గురువారం అవగాన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీఓ జీవీఎస్ నారాయణ, ఏపీయం హరినారాయణ పాల్గొన్నారు.

'నా ఇష్టంగానే భూమి రాసిచ్చా..'

కారేపల్లి: బాగోగులు చూస్తున్నందునే తన చిన్నకుమారుడికి బహుమతిగా నాలుగెకరాల భూమి రాసిచ్చానని మండలంలోని భాగ్యనగర్‌తండాకు చెందిన ఆలోతు జీజా వెల్లడించింది. ఐదెకరాల భూమిలో పెద్ద కొడుకు చందాకు ఎకరం ఇవ్వగా, రెండో కుమారుడు రాంచందర్‌కు తన భర్త బాలు సింగరేణి ఉద్యోగాన్ని ఇప్పించామని తెలిపింది. ఆతర్వాత చిన్న కుమారుడు మోహన్ తన బాగోగులు చూసుకుంటుండడం, మిగతా వారు పట్టించుకోకపోగా పంచాయితీ నిర్వహించినా ఫలితం లేకపోవడంతో తన ఇష్టంగానే మోహన్‌కు నాలుగెకరాలు పట్టా చేయించానని ఆమె వెల్లడించింది.

ఆరుగురిపై కేసు నమోదు

చింతకాని: మండలంలోని గాంధీనగర్ కాలనీ గ్రామానికి చెందిన పెనుగొండ సాయి, తమ్మిశెట్టి గోపీచంద్, రామన వికాస్, మణిదీప్, అన్నం గోపి, షేక్ వసీం అను ఆరుగురు వ్యక్తులపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో గురువారం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 16న గణేష్ నిమజ్జన కార్యక్రమంలో భాగంగా వినాయకుని ఊరేగింపు జరుగుతుండగా గ్రామానికి చెందిన బూరుగడ్డ త్రివేందర్, ఉపేందర్, సింగారపు అజయ్‌కుమార్ అను ముగ్గురు వ్యక్తులతో సదరు ఆరుగురు వ్యక్తులు కలిసి గొడవ పడి చేతులతో కొట్టి చంపుతామని బెదిరించారు. బూరుగడ్డ త్రివేందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై నాగుల్‌మీరా కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

శ్మశాన వాటికలో చేతిపంపు

వైరా: వైరాలోని బ్రహ్మణపల్లి శ్మశానవాటికలో లయన్స్‌క్లబ్ ఇయర్‌లో భాగంగా గ్రేట్ విజన్ ఆధ్వర్యంలో పర్మినెంట్ ప్రాజెక్టు కింద చేతి పంపును నిర్మించి గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ 320సీ గవర్నర్ యారాల ప్రభాకర్‌రెడ్డి, పాస్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, శ్రీకాంత్, సతీష్‌కుమార్, శ్యాంబాబు, ప్రభాకర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌ఎం సేవలు అభినందనీయం

మధిర: మండలంలోని మాటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం చెరుపల్లి శ్రీహరి సేవలు అభినందనీయమని మధిర మండల విద్యాశాఖ అధికారి ప్రభాకర్ పేర్కొన్నారు. గత మార్చిలో జరిగిన పది పరీక్షల్లో వందశాతం ఫలితాలు సాధించడమే కాక క్రీడల్లో ప్రత్యేక శిక్షణ అందిస్తూ పలువురు విద్యార్థులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యేలా తీర్చిదిద్దుతున్నారని ప్రశంసించారు. ముదిగొండ సోషల్ వెల్ఫేర్ ఉపాధ్యాయుడు, చిత్రకారుడు దోమల హ్యారి నవీన్ కుమార్ అందించిన హెచ్ఎం చిత్రపటాన్ని.. ఎంఈఓ ప్రభాకర్, భరత్ విద్యాసంస్థల అధినేత వెంకటరెడ్డి, పూర్వ విద్యార్థి సంఘ అధ్యక్షుడు శ్రీకృష్ణ ప్రసాద్ చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ ముదిగొండ ప్రిన్సిపాల్ సైదులు, వైస్ ప్రిన్సిపాల్ రాములు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సన్మానం

చింతకాని: మండలంలోని పందిళ్లపల్లిలో ఇటీవల బదిలీపై వెళ్లిన గ్రామ పంచాయతీ కార్యదర్శి నిఖిల్‌ను గురువారం గ్రామపెద్దలు సన్మానించారు. శాలువాలతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు సూరారెడ్డి, రాంబాబు, జానికిరాములు, ప్రభాకర్‌రెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు, ఉపాధి హామీ సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రీడలతోనే మానసిక ఉల్లాసం

మండలస్థాయి క్రీడా పోటీలు ప్రారంభం



ముదిగొండ: బాణాపురం పాఠశాలలో ఖో ఖో ఆడుతున్న విద్యార్థినులు

మధిర/ఎర్రుపాలెం/ముదిగొండ: మండల స్థాయి క్రీడా పోటలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల్లో ఆయా అధికారులు ప్రారంభించారు. గురువారం మధిరలోని టీవీఎం పాఠశాలలో మున్సిపల్ కమిషనర్ షఫీ ఉల్లా, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, ఎంఈఓ ప్రభాకర్ ప్రారంభించారు. అదే విధంగా ఎర్రుపాలెంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎస్సై వెంకటేష్ ,ఎంపీడీఓ సురేందర్‌నాయక్‌లు ప్రారంభించగా.. క్రీడా పతాకాన్ని తహసీల్దార్ ఉషాశారద, ఎంఈఓ ప్రభాకర్‌రావులు ఆవిష్కరించారు. ముదిగొండలోని బాణాపురం జెడ్పీ పాఠశాలలో తహసీల్దార్ సునిత ఎల్జిబెత్ ప్రారంభించి మాట్లాడారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో క్రీడల కన్వీనర్, స్థానిక హెచ్ఎం జీవీఎన్ రాజు, పీడీ జమలయ్య, పీఈటీలు జీవీఎస్ఎన్‌రెడ్డి, నాగేశ్వరరావు, సొసైటీ వైస్ చైర్మన్ కడియం శ్రీనివాసరావు, పలువురు కాంగ్రెస్ నాయకులు, భరత్ విద్యాసంస్థల అధినేత శీలం వెంకటరెడ్డి, పుతుంబాక శ్రీకృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సత్తుపల్లి నియోజకవర్గంలో..



కల్లూరు: ఆటలపోటీలలో విజేతలు

వేంసూరు/చింతకాని/కల్లూరు: వేంసూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అండర్ 14, 17 విభాగాల్లో బాలబాలికలు ఖోఖో, వాలీబాల్, కబడ్డీ, అథ్లెటిక్స్ నిర్వహించారు. మొదటి రోజు జూనియర్ల నిర్వహించగా.. నేడు సీనియర్లకు పోటీలు నిర్వహిస్తారని హెచ్ఎం సుధాకర్‌రెడ్డి, పీడీ రమాకుమారి తెలిపారు. అదే విధంగా చింతకానిలోని లచ్చగూడెం ఉన్నత పాఠశాలలో నిర్వహించిన క్రీడల పోటీలను తహసీల్దార్ అనంత రాజు ప్రారంభించారు. కల్లూరులో అండర్ 14, 17 విభాగంలోని వాలీబాల్, కబడ్డీ, ఖోఖో పోటీల్లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో.. పలు పాఠశాలలు గెలుపొందగా.. విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పీడీలు బొంతు శ్రీనివాసరావు, రాఘవులు, లలిత, పీఈటీ భూపతి పాల్గొనగా.. చింతకానిలో మండల విద్యాశాఖాధికారి మోదుగు శ్యాంసన్, కాంప్లెక్స్ హెచ్ఎం బీవీ శర్మ, శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు, ముదిగొడలో.. ఎంపీడీఓ శ్రీధర్‌స్వామి, ఎంపీఓ వాల్మీకి కిషోర్, ఎంఈఓ శ్యాంసన్, ఎంఎన్ఓ రమణయ్య, ఏపీపీసీ చైర్మన్ ఉపేంద్ర, మండల క్రీడా కార్యదర్శి రామారావు, క్రీడా పరిశీలకుడు రమణ, హెచ్ఎం వెంకట్రామిరెడ్డి కల్లూరులో.. ఎంఈఓ ప్రసాద్, ఏఎంసీ చైర్మన్ నీరజాదేవి, పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్ఎం నాగలక్ష్మి, స్టాఫ్ సెక్రటరి వెంకటేశ్వరరావు, కల్లూరు మండల కార్యదర్శి చిన్నబాబు, నిర్వాహణ కార్యదర్శులు భీమ, పసుపులేటి వీరరాఘవయ్యలు తదితరులు పాల్గొన్నారు.

ఏన్కూరులో..



క్రీడాజ్యోతిని వెలిగిస్తున్న ఎంపీడీఓ సకినాల రమేష్

ఏన్కూరు: స్థానిక గురుకుల విద్యాలయంలో నిర్వహించిన క్రీడా పోటీలను ఎంపీడీఓ సకినాల రమేష్ ప్రారంభించి మాట్లాడారు. ఈ నెల 20వరకు పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి దుగ్గిరాల జయరాజు, ప్రిన్సిపాల్ తుడి శ్రీనివాసరెడ్డి, హెచ్ఎం సైదయ్య, శ్రీనివాస్, కేజీబీవీ ప్రిన్సిపాల్ తులసి పాల్గొన్నారు.

సాగర్ జలాలు అందించాలి



వైరాలో నిరసన తెలుపుతున్న నాయకులు

వైరా: ఇటీవల కురిసిన వర్షాలతో గండిపడిన సాగర్ ఎడమ కాల్వకు సత్వరమే మరమ్మతులు చేపట్టి రైతులకు సాగునీరు అందించాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. గురువారం కల్లూరులోని ఇరిగేషన్ కార్యాలయం ఎదుట గురువారం ఆందోళన చేపట్టనున్నట్లు నాయకులు ప్రకటించారు. దీంతో నాయకులను గృహ నిర్బంధం చేయడంతో వైరాలోని బోడేపూడి భవన్ వద్ద ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు రామారావు, చలపతిరావు, నాగేశ్వరరావు, సుధాకర్, శ్రీనివాసరావు, సాంబశివరావు, వెంకట్, పురుషోత్తం, శ్రీనాథ్, ప్రసాద్ పాల్గొన్నారు.

జలవనరుల శాఖ డివిజన్ కార్యాలయం వద్ద రైతుల నిరసన

కల్లూరు: సాగునీరు అందించాలని జలవనరుల డివిజన్ కార్యాలయం వద్ద రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలిపి ఈఈ లక్ష్మణరావుకు, ఆర్డీఓ కార్యాలయంలో డీఏఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా నాయకుడే తాతా భాస్కర్‌రావు మాట్లాడుతూ.. సాగర్ ఎడమ కాలువకు గండ్లు పడి పద్దెనిమి రోజులు కావస్తున్నా ప్రభుత్వం గండ్లు పూడ్చకుండా నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. ఒక్కో ఎకరానికి రూ.20వేలు పెట్టి సాగుచేస్తే సాగునీరు లేక పంటంతా ఎండిపోతుందన్నారు. అనంతరం స్టేషన్‌కు వెళ్లి సీఐ ముత్యలింగంతో మాట్లాడి అరెస్ట్ చేసిన మండల నాయకులను విడుదల చేయాలని కోరాగా.. పోలీసులు విడుదల చేశారు. టీడీపీ నాయకులు నిరసనలో పాల్గొని సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు నరసింహారావు, బాబు, హనుమయ్య, టీడీపీ నాయకులు రంగారావు, శ్రీనివాసరావు, శ్రీనివాసరావు, గోపాలరావు ఉన్నారు.

డీఈఈకి వినతి..



డీఈఈ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

తల్లాడ: నాగార్జున సాగర్ జలాల విషయమై తల్లాడ మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో జల వనరుల శాఖ డీఈఈ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందించారు. నీరు లేక పంటలు వడబడి పోతున్నాయని, పత్తి, మిర్చి పైర్లు పరిస్థితి కూడా అంతే ఉందన్నారు. ఈ విషయమై డీఈ మాట్లాడుతూ.. ప్రస్తుతం మరమ్మతులు జరుగుతున్నాయని త్వరలోనే నీటిని విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వీరారెడ్డి, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాపై సమావేశం

ముదిగొండ/ఎర్రుపాలెం/బోనకల్/పెనుబల్లి/వేంసూరు/ఏన్కూరు/కారేపల్లి: మండల పరిషత్ కార్యాలయాల్లో గురువారం ఓటర్ల జాబితాపై అఖిలపక్ష నాయకులతో సమావేశం నిర్వహించారు. ముదిగొండ, ఎర్రుపాలెం, బోనకల్, పెనుబల్లి, వేంసూరు, ఏన్కూరు మండల పరిషత్ కార్యాలయల్లో నిర్వహించిన సమావేశాల్లో ఎంపీడీఓలు శ్రీధర్‌స్వామి, శాస్త్రి, సురేందర్‌నాయక్, అన్నపూర్ణ, రమాదేవి, సకినాల రమేష్ పాల్గొని మాట్లాడారు. అదే విధంగా కారేపల్లిలో తహసీల్దార్ సంపత్‌కుమార్, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాజకీయ నాయకులు జాబితాను పరిశీలించి ఏమైన అభ్యంతరాలుంటే ఈ నెల 21లోగా లిఖితపూర్వకంగా గ్రామ పంచాయితీ కార్యదర్శులకు గాని, మండల పరిషత్ కార్యాలయంలో గాని సమర్పించాలని కోరారు. ఈ నెల 28న తుది ఓటర్ల జాబితా తయారువుతుందన్నారు.ఈ కార్యక్రమాలల్లో ఎంపీఓలు రంజిత్ కుమార్, వాల్మీకి కిషోర్, పర్వీనా కైసర్, ఆర్ఐ నరసింహారావు, జార్జి, ఎంపీఈఓ ఉపేంద్రయ్య, తహసీల్దార్ సీహెచ్ శేషగిరిరావు, ఎంపీ జీవీఎస్ నారాయణ, సూపరింటెండెంట్ తుమ్మలపల్లి కృష్ణ, అన్ని రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



బోనకల్: మాట్లాడుతున్న ఎంపీడీఓ శాస్త్రి

సమస్యల పరిష్కారానికి పీఆర్‌టీయూ కృషి



మాట్లాడుతున్న బ్రహ్మారెడ్డి

మధిర: పీఆర్‌టీయూ మధిర మండల బాధ్యులు ఉపాధ్యాయులకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని ఆ సంఘం జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఆర్.బ్రహ్మారెడ్డి అన్నారు. గురువారం పీఆర్‌టీయూ మధిర మండల శాఖ నూతన కార్యవర్గ సమావేశం మండల శాఖ అధ్యక్షులు చిలుకూరి సత్యనారాయణరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నూతనంగా ఏర్పడిన మండల శాఖ కూడా ఆ దిశగా ముందుకు పోతుందన్నారు. జిల్లా శాఖ నుంచి మధిర మండల శాఖకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో పీఆర్‌టీయూ మండల ప్రధాన కార్యదర్శి పి.సుధాకర్, మాజీ అధ్యక్షులు రవికుమార్, నాయకులు కృష్ణారెడ్డి, సంగారావు, జమీర్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

డీఏలను విడుదల చేయాలి

కారేపల్లి: పెండింగ్‌లో ఉన్న ఆర్థిక బకాయిలు వెంటనే విడుదల చేయాలని టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి శ్యాంసుందర్ డిమాండ్ చేశారు. గురువారం కారేపల్లి మండలంలోని గేటుకారేపల్లి హైస్కూల్‌లో నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎస్‌జీటీలకు ప్రమోషన్స్ ఇవ్వాలని, ఆశ్రమ పాఠశాలల్లో పని చేస్తున్న సీఆర్‌టీలను రెగ్యులర్ చేయాలన్నారు. వెంకటేశ్వరరావు, మల్లేశం, సుధాకర్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

రేషన్ కార్డులివ్వాలి

తల్లాడ: అర్హులైన పేదలందరికీ రేషన్‌కార్డులు అందించాలని సీపీఎం తల్లాడ మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు అన్నారు. శుక్రవారం నూతనకల్‌లో నిర్వహించిన సీపీఎం శాఖా మహాసభలలో ఆయన మాట్లాడారు. అనంతరం సీపీఎం నూతనకల్ శాఖా కార్యదర్శిగా కర్లకంటి శ్రీనువాసరావును ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు సత్యనారాయణరెడ్డి, మోహన్‌రావు, కృష్ణయ్య, కృష్ణయ్య, నన్నేసాహెబ్, ఆనందరావు, వెంకటయ్య పాల్గొన్నారు.

ఆరుగ్యారంటీలు అమలు చేయాలి..

ఏన్కూరు: కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. గురువారం తిమ్మారావుపేటలో నిర్వహించిన ఆ పార్టీ మహాసభలో ఆమె పాల్గొని మాట్లాడారు. నాయకులు సత్యనారాయణ, నాగేశ్వరావు, బాలాజీ, రాములు, సత్యనారాయణ పాల్గొన్నారు.

ప్రజలపై మోయలేని భారం..

సత్తుపల్లిరూరల్: సామాన్య ప్రజలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భారాలు మోపుతున్నాయని సీపీఎం మండల కార్యదర్శి జాజిరి శ్రీనివాస్ అన్నారు. గురువారం తాళ్లమడ గ్రామంలో.. బాల బుచ్చయ్య అధ్యక్షతన సీపీఎం మహాసభ నిర్వహించారు. పార్టీ జెండా కొలికపోగు జగపతిరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఎం గ్రామ కార్యదర్శిగా సనందన్‌రావును ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. సీపీఎం నాయకులు శ్రీనివాసరావు, రామారావు, పున్నమయ్య, వెంకటేశ్వరరావు, సుజాత, రమాదేవి, వెంకటేశ్వరరావు, కన్నయ్య, రామకృష్ణ పాల్గొన్నారు.

ప్రజలను మోసం చేస్తున్నారు..

బోనకల్: మతం, కులం పేరుతో బీజేపీ ప్రజలను మోసం చేస్తుందని సీపీఎం రాష్ట్రకమిటీ సభ్యుడు పొన్నం వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని గోవిందాపురంలో సీపీఎం గ్రామశాఖ మహాసభ గురువారం జరిగింది. తొలుత తెలంగాణ అమర వీరుల స్తూపానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి.. మాట్లాడారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు.

సీపీఎం అభివృద్ధికి కృషి చేయాలి..

చింతకాని: మండలంలో సీపీఎం అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పార్టీ మండల కార్యదర్శి మడుపల్లి గోపాలరావు తెలిపారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో పలు గ్రామాల పార్టీ గ్రామశాఖ కార్యదర్శులను నియమించారు. మత్కేపల్లి గ్రామ శాఖ కార్యదర్శిగా జిల్లపల్లి పుల్లయ్య, రామకృష్ణాపురం గ్రామశాఖ కార్యదర్శిగా వాకా సీతారావిఎరెడ్డి, చింతకాని గ్రామశాఖ కార్యదర్శిగా గడ్డం కోటేశ్వరరావు నియమితులైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు వత్సవాయి జానికిరాములు, దేశబోయిన ఉపేందర్, గడ్డం రమణ, పగడాల బాబురావు పాల్గొన్నారు.

ముందస్తు అరెస్టులు సరికాదు

కల్లూరు: సాగర్‌నీరు అందించాలని కోరుతూ.. తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో కల్లూరు మండల కేంద్రంలో చేపట్టిన ధర్నాను జిల్లా పోలీస్ యంత్రాంగం రైతులను, రైతు సంఘం నాయకులను అక్రమ అరెస్ట్ చేయడాన్ని రైతులు తీవ్రంగా ఖండించారు. గురువారం తెల్లవారు జామున తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్‌ని ఖమ్మంలో తన నివాస గృహంలో టూటౌన్ పోలీసులు వెళ్ళి ముందస్తు అరెస్ట్ చేశారని, జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబును వైరాలో గృహనిర్బంధం చేశారని, కల్లూరు మండల కార్యదర్శి మాదాల వెంకటేశ్వరరావు, తన్నీరు కృష్ణార్జునరావు, ముదిగుండ అంజయ్య, నాయకులను, రైతులను పోలీసులు ముందుగా అరెస్ట్ చేయడాన్ని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాతా భాస్కర్ రావు, రైతులు తీవ్రంగా ఖండించారు.

ఏఈఈగా ఎంపిక

చింతకాని: మండలంలోని లచ్చగూడెంకి చెందిన సరికొండ సూర్య గణేష్‌రాజు తెలంగాణ జెన్‌కో డిపార్ట్‌మెంట్‌లో ఏఈఈగా ఎంపికయ్యాడు. ఇటీవల టీఎస్‌పీఎస్సీ విడుదల చేసిన జెన్‌కో ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఏఈఈగా ఎంపిక కావడంతో గ్రామస్తులు, తల్లిదండ్రులు అభినందించారు.

మధిర ఆర్టీసీ డిపోలో డిమాండ్స్ డే..

మధిర: టీఎస్ ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు గురువారం ఆర్టీసీ కార్మికులు మధిర డిపోలో డిమాండ్స్‌డే నిర్వహించారు. ఈ సందర్భంగా నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు నాగరాజు, బండి శ్రీను మాట్లాడుతూ.. ప్రభుత్వం నిధులు ఇచ్చి 3వేల బస్సులను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీకి నెలకు రూ.430 కోట్ల రీ ఎంబర్స్ ఇవ్వాలన్నారు. కార్మిక ఉద్యమాలపై ఆంక్షలు ఎత్తివేసి.. ఎన్నికలు నిర్వహించాలని కోరారు. అన్ని ఖాళీలను రెగ్యులర్ ప్రాతిపదికన భర్తీ చేయాలన్నారు.

ముస్లింల ధర్నా

చింతకాని: మండలంలోని నాగులవంచ జీపీ ఎదుట 11వ వార్డుకు చెందిన ముస్లింలు గురువారం ధర్నా నిర్వహించారు. గ్రామంలో రహదారి సౌకర్యం లేకుండా.. సైడ్ కాల్వపై గదిని నిర్మించారన్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే తమపై అక్రమ కేసులు పెడుతున్నారని, ఇప్పటికైనా అధికారులు స్పందించి సైడు కాలువపై నిర్మించిన గదిని తొలగింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాకు సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ మండల ఇన్‌చార్జ్ నాగేశ్వరరావు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో ముస్లింలు సోందు సాహెబ్, హుస్సేన్ సాహెబ్, నాగుల్‌మీరా తదితరులు పాల్గొన్నారు.

గురుకుల ఉపాధ్యాయుల నిరసన

ఎర్రుపాలెం: గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు తమ సమస్యల పరిష్కారం కోరుతూ.. గురువారం యూటీఎఫ్ నాయకులతో కలిసి నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ మండల కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బందారు నాగరాజు అనుమోలు కోటేశ్వరరావు మాట్లాడారు. సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోతే ఈ నెల 22, 23 తేదీల్లో కలెక్టర్‌కు, ఎమ్మెల్యేలకు మెమోరాండం అందజేస్తామన్నారు. మరియు శాసనసభ్యులకు మెమోరాండమ్ ఇవ్వటం జరుగుతుందని, ఈ నెల 28న హైదరాబాదులో మహాధర్నా జరుగుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ జ్యోతి, ఉపాధ్యాయులు పరమేశ్వరి, ధనలక్ష్మి, శాంతి, అరుణ,శిరీష, నాగచైతన్య తదితరులున్నారు.

పౌష్టికాహారంపై అవగాహన అవసరం

కల్లూరురూరల్: పౌష్టికాహారంపై అవగాహన అవసరమని కల్లూరు సీడీపీఓ నిర్మల జ్యోతి తెలిపారు. గురువారం కల్లూరులోని గురుకులంలో ఐసీడీఎస్, వైద్యశాఖ అధికారులకు నిర్వహించిన ఒకరోజు ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించగా.. మాస్టర్ ట్రైనర్ సత్తుపల్లి సీడీపీఓ కనకదుర్గ, న్యూట్రిషన్ ప్రోగ్రాం జిల్లా కోఆర్డినేటర్లు బాబు, మహేష్ శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పోషక ఆహారం లోపం గల పిల్లలను గుర్తించి దగ్గరలోని హెల్త్ సెంటర్‌కు, లేదా ఎన్ఆర్సీకి రిఫర్ చేయాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో కల్లూరు, సత్తుపల్లి ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలోని ఏసీడీపీఓలు మహబూబ్ అలీ, రత్తమ్మ, మెహర్ ఉన్నిసాబేగం, ప్రభుత్వ వైద్యులు కల్లూరు, తల్లాడ, పెనుబల్లి, వేంసూరు, సత్తుపల్లి మండలాలకు చెందిన ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



ఐసీడీఎస్, వైద్య ఆరోగ్య సిబ్బందికి శిక్షణ ఇస్తున్న దృశ్యం

కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లి: సాగర్ కాలువకు ఇటీవల వరదల వల్ల గండ్లు పడటంతో సానీరు లేక రైతుల పొలాలు ఎండిపోతున్నాయని.. సాగర్ కాలువకు పడిన గండ్లను త్వరగా పూడ్చివేయాలని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, కాంగ్రెస్ నాయకులు దయానంద్‌లు గురువారం కలెక్టర్‌ను కలిసి పరిస్థితిని వివరించారు. సత్తుపల్లి సింగరేణి ప్రభావిత ప్రాంతాల గ్రామాల గురించి, వరదల వల్ల సత్తుపల్లి నియోజకవర్గంలో జరిగిన నష్టంపై జిల్లా కలెక్టర్‌కు వివరించారు.

సాగర్‌గండ్లు పూడ్చాలి : మాజీ ఎమ్మెల్యే

సత్తుపల్లిటౌన్: వరదలతో దెబ్బతిన్న నాగార్జున సాగర్ ఎడమకాలువ గండ్లను వెంటనే పూడ్చి రైతుల పంటలను నీరు అందించాలని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ప్రభుత్వాన్ని గురువారం కోరారు. కల్లూరు, పెనుబల్లి మండలాల్లో లిఫ్ట్‌ఇరిగేషన్ల ట్రాన్స్‌ఫార్మర్లు పని చేయక పోవటంతో నీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే విద్యుత్ పునరుద్ధరణ చేసి నీటిని అందించాలని విజ్ఞప్తి చేశారు.

మిస్ట్‌లో డ్రోన్ టెక్నాలజీపై శిక్షణ

సత్తుపల్లిరూరల్: మండలంలోని కొత్తూరులోని మదర్‌థెరిస్సా అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ ఫైనలియర్ చదువుతున్న ఈసీఈ బ్రాంచ్ విద్యార్థులకు డ్రోన్ టెక్నాలజీపై గురువారం అవగాహన కల్పించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ చలసాని హరికృష్ణ తెలిపారు. ఈ హ్యాండ్స్ ఆన్ ట్రైనింగ్ ప్రోగ్రాం ఆన్ డ్రోన్ టెక్నాలజీ కి రిసోర్స్ పర్సన్‌గా టి.ముత్తుకుమారన్, ఎన్ఎస్ఐసీ టీఎస్ఐ డిప్యూటీ మేనేజర్ వ్యవరించారు. డ్రోన్‌ని ఫ్లయింగ్ రోబోట్‌గా పిలుస్తారన్నారు. దీని స్థితిగతులను ఎంబెడెడ్ సిస్టమ్‌లలో సాఫ్ట్‌వేర్ టెక్నాలజీతో రూపొందించిన రిమోట్‌తో నియంత్రించవచ్చునన్నారు. ఇది ఆన్ బోర్డ్ సెన్సార్‌లు, జీపీఎస్‌తో కలిసి పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చలసాని హరికృష్ణ మాట్లాడుతూ మొదట్లో రక్షణ రంగంలో ఉన్న డ్రోన్‌ల వినియోగం ఆ తర్వాత ఇతర రంగాలకు విస్తరించిందన్నారు. అదే విధంగా ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ప్రజలకు ఆహారం, మందులు, ఇతర నిత్యావసర సామగ్రిని అందించడానికి డ్రోన్‌లు సహాయం అవసరముందన్నారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ డీన్ డాక్టర్ జాకీర్ హుస్సేన్, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ రామచంద్రరావు, ఈసీఈ విభాగం అధిపతి డాక్టర్ జి.ఉదయ్‌కిరణ్, భార్గవ్, కన్వీనర్ పావని, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



డ్రోన్ టెక్నాలజీలో శిక్షణ పొందిన విద్యార్థులతో కళాశాల యాజమాన్యం

మానవ హక్కుల చట్టాలపై శిక్షణ

వైరా: వైరాలోని వ్యవసాయ మార్కెట్ సమీపంలో ఉన్న హ్యూమన్ రైట్ సొసైటీ కార్యాలయంలో గురువారం మానవ హక్కుల చట్టాలపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రస్తుత చట్టాలల్లో జరిగిన మార్పులు, చేర్పులపై వివరించారు. కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ సొసైటీ, బహుజన అభ్యుదయ సేవా సమితి వ్యవస్థాపకుడు ఆదూరి ఆనందం, అధ్యక్షురాలు మణి, బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు అండగా..



ఎమ్మెల్యే మట్టా రాగమయికి విరాళం అందజేస్తున్న దృశ్యం

సత్తుపల్లి: ఖమ్మం వరదబాధితులకు కల్లూరు ప్రతిభ విద్యానికేతన్ స్కూల్ చైర్మన్ లక్కినేని ప్రసాద్ రూ.20వేలు నగదును ఎమ్మెల్యే మట్టా రాగమయికి గురువారం అందించారు. అదే విధంగా సత్తుపల్లి విశ్వశాంతి స్కూల్ చైర్మన్ పసుపులేటి నాగేశ్వరరావు, స్టాఫ్, విద్యార్థులకు రూ.5వేల నగదు, 4 క్వింటాళ్ల బియ్యం అందించారు.

రేజర్ల పాఠశాల విద్యార్థులు..

సత్తుపల్లిరూరల్: మండలంలోని రేజర్ల జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు సేకరించిన రూ.6,150లు విరాళాలను గురువారం ఎంఈఓ వెంకటేశ్వరరావుకు హెచ్ఎం నాగమణి అందజేశారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సరుకులు పంపిణీ..



దుస్తులు అందిస్తున్న వరప్రసాద్

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి బైబిల్‌మిషన్ చర్చి నిర్వాహకులు బేతంపూడి వరప్రసాద్, దేవమణి ఆధ్వర్యాన బాధితులకు ఐదు క్వింటాళ్ల బియ్యం, చిన్నారులకు నూతన వస్త్రాలు, దుప్పట్లు అందించారు. కార్యక్రమంలో బేతంపూడి ఏసురత్నం మెమోరియల్ ట్రస్ట్, కార్మెల్ షారోను చారిటబుల్ ట్రస్ట్ నేతృత్వంలో బాధితులకు వీటిని పంపిణీ చేశారు. బేతంపూడి చార్లెస్‌బెన్నీ, దేవదాస్‌బెన్నీ, నీరీక్షణరావు, జాన్‌పాల్, రోజా, దయాకర్‌రెడ్డి, మేరీరత్నం, దానమ్మ, జీవన్ పాల్గొన్నారు.

15 క్వింటాళ్ల బియ్యం..

పెనుబల్లి: పెనుబల్లి గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సేకరించిన 15 క్వింటాళ్ల బియ్యాన్ని సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రాగమయి, డాక్టర్ దయానంద్‌లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు కోటేశ్వరరావు, చెన్నారావు, రాజా తదితరులు పాల్గొన్నారు.

సత్తుపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో..

వేంసూరు: సత్తుపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రోగ్రాం చైర్మన్ లయిన్ గంధ్ర సోమిరెడ్డి, కోచైర్మన్ లయిన్ వెల్ది జగన్‌మోహన్‌రావు బాధితులకు నిత్యావసరాలు పంపిణీ ప్రారంభించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డ్రిస్టిక్ గవర్నర్ యారాల ప్రభకర్‌రెడ్డి, పాస్ట్ డ్రిస్టిక్ గవర్నర్ దార కృష్ణరావు,పుచ్చకాయల సోమిరెడ్డి, భాను ప్రకాష్,,దూబా శ్రీనివాసరెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

6.25 క్వింటాళ్ల బియ్యం..



బియ్యం వితరణ చేస్తున్న దాతలు

కల్లూరురూరల్: మండలంలోని బత్తులపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు 6 క్వింటాళ్ల 25 కేజీల బియ్యాన్ని ఖమ్మం సహాయ నిధికి అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, దాతలు లక్కిరెడ్డి ఏసీ రెడ్డి, పాదిలి వెంకటేశ్వర్లు, శ్రీనివాసరెడ్డి, మాధవరెడ్డి, చిన్న పిచ్చిరెడ్డి, పుల్లారెడ్డి, నరసింహా, నాన్నయ్య పేర్కొన్నారు.